"తీసుకు వెళ్ళేదా?" ఆమె ప్రక్కనుండి జవాబేమీ రాకపోయేసరికి రెండడుగులు ముందు కేశాడు.

"అలవాటైపోయాడు.... నానీ లేకపోతే నాకు నిద్ర రాదు" వీల్లేదన్నట్టుగా అతనివేపు చూసింది.

"మరి నాకూ అలవాటు కావాలిగా...?"

"ఇంతకు మించిన అలవాట్లు మరెన్నో ఉన్నాయిగా?"

ఓరగా అతనివేపు చూసింది. కిరీటికి కోపం రాలేదు. ఆమెకింకా కోపం తెప్పించాలనుంది కోపంతో తనపై విరుచుకు పడితే కనీసం ఆ విధంగానైనా ఆయనతో కొంత సేపు మాట్లాడే అవకాశం కలిగినందుకు తృప్తి పడాలనుంది. ఆవేశంతో తనపై కలియబడితే ఆ స్పర్శతోనైనా కోరుకున్న ఆనందాన్ని అనుభవించాలనుంది.

"శిల్పా! ఐ లవ్ యూ!"

అతడి కంఠంలో అలసటతో అరమోడ్పులవుతున్న ఆమె కళ్ళను చుంబించాలన్న లాలసత్వం....

కోర్కెను ప్రతిఫలిస్తున్న అతడి కళ్ళను చూస్తుంటే ఆమెకు లొంగి పోతానేమో అన్న భయంగానూ, లొంగిపోవాలన్న కోరికగానూ వుంది.

కానీ ముందుగా నా విషయం తేల్చుకోవాలి.

అతడి గతం గురించి తనకు స్పష్టం కావాలి.

అంతవారకూ మనస్ఫూర్తిగా అతడికి చేరువ కాలేదు.

"శిల్పా..."

తమకంతో మరో రెండడుగులు ముందుకు వేశాడు.

"నానీని తీసుకు వెళ్ళండి ....." భయంగా రెండడుగులు వెనక్కి జరిగింది.

"నాకు కావలసింది నానీ కాదు." అస్థిమితంగా దిక్కులు చూశాడు.

"నేను ముందే ఊహించాను ...." ధైర్యాన్ని కూడ గట్టుకుంటూ జవాబిచ్చింది.

"నిజం....నాకు కావలసింది నువ్వు...." అభిమానంతో అతడి తల వాలిపోయింది.

"మీరు పిలవగానే పరుగెత్తుకు రావటానికి నేను జయశ్రీని కాను."

దెబ్బ తిన్నట్టుగా అమె వేపు చూశాడు.

"నువ్వనుకుంటున్నట్టుగా జయశ్రీకి నాకు ఎటువంటి సంబంధంలేదు." ఆవేశాన్ని అదిమి పెట్టుకుంటూ జవాబిచ్చాడు.

"మరో క్షణం పోతే నానీకి మీకు ఎటువంటి సంబంధం లేదని కూడా అనగల సమర్థులు మీరు."అలా రెచ్చగొడితే గాని అతడు నిజం చెప్పడనిపించింది.

"నానీ విషయంలో కూడా నీ అనుమానం నిజంకాదు."

"ఇలాంటి జవాబును నేను ముందే ఊహించాను."

ఆవేశంతో అతడి పిడికిళ్ళు బిగుసుకున్నాయి. దోషిలా సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన తన దుస్థితి అతనికి సహింపరానిదిగా వుంది.

"ఇంకా ఏం ఊహించావు?"

"నాముందు నానీని కొడుకుగా అంగీకరించలేక సతమతమవుతున్న మీరు త్వరలోనే నాకు ఉద్వాసన చెబుతారని, నానీని కన్న కన్యను కాపురానికి తీసుకొచ్చి....."

"శిల్పా...."

కిరీటి కంఠంలోని కరుకుదనానికి తృళ్ళిపడిన శిల్ప చెప్పాలనుకున్న మాటల్ని మధ్యలోనే ఆపేసింది.

"నువ్వు నన్నెప్పటికీ అర్థంచేసుకోలేవు."

కోపాన్ని దిగమింగుతున్నట్టుగా గోడకి జారగిలపడి పోయాడు.

"అర్థం చేసుకొనే అవకాశాన్ని మీరివ్వటం లేదు."

"కాదు ... అవకాశాన్ని తీసుకునేటంత దగ్గరగా నువ్వు రావటం లేదు."

"రావాలంటే ముందు మీరు నాకు అర్థంకావాలి." పరాజితుడైనట్టుగా బయటికి నడిచాడు.

ఎలా...చెట్టుముందా విత్తుముందా అంటే జవాబేం చెప్పాలి?

పిచ్చికుదరాలంటే పెళ్లికావాలి... పెళ్ళికావాలంటే పిచ్చికుదరాలి.

పరిష్కారం కాని సమస్య ఇది.

ఆలోచనల మధ్య అలాగే మగత నిద్రలోకి జారిపోయాడు కిరీటి .

## 13

మరుసటి రోజు తెల్లవారు జామునే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయకుండా కిరీటి వెళ్ళిపోయాడని తెలిసింది.

ఆ తర్వాత రెండురోజులు కూడా కిరీటి అలాగే ప్రవర్తించటంతో తనకు కనిపించటానికి మోహం చెల్లక అలా చేస్తున్నాడేమో అనుకుంది శిల్ప.

పైగా నానీతో కూడా ఎక్కువగా సంబంధం పెట్టుకోక పోవటంతో ఆమె అనుమానం మరింత బలపడింది.

ఒకటి రెండు సార్లు ఆ విషయాన్నే ప్రత్యేకంగా గుర్తు చేయటంతో ఏమని జవాబు చెప్పాలో అర్థం కాలేదామెకు.

పూర్వం తనెంత అవమానించినా నిబ్బరంగా తన కెదురయ్యే కిరీటి ఎంతో చిన్నబుచ్చుకుంటేగాని అలా ప్రవర్తించడని నిర్ధారణకు వచ్చాక ఆమె నిలకడగా ఉండలేక పోయింది.

అతడి వంచనే ఉంటూ తను అంత అతిగా సంచరించటం తన పొరపాటే అనుకుంటూ ఉండగా సునీత దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది.

రాసిందవటం మూలంగా కవరు విప్పింది.

"శిల్పా....

నీ ఉత్తరం చదివాక వెంటనే ఎలా జవాబు రాయాలో అర్థంకాక జాప్యం చేశాను, క్షమించు.

పిచ్చి మొద్దూ! నేను చెప్పిందేమిటి.... నువ్వు చేసిందేమిటి? చెప్పకుండా గడపదాటి బయటకు వెళ్ళిన ఆడదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంట అడుగుపెట్టనివ్వని మగాళ్ళే అధికంగా వున్న యీ సమాజంలో అరుదైన వ్యక్తిత్వం గల పురుషోత్తముడే మీ ఆయన.

పైగా అనారోగ్యంతో బాధపడుతున్న మనిషే... నీ సపర్యతో కోలుకోవాల్సింది పోయి 'గాభరాపడతావని నీకు తెలియపరచలేదు' అంటూ తనదే తప్పన్నట్టుగా సంజాయిషీ ఇచ్చుకునే అలాంటి సౌమ్యుడు భర్తగా లభించినందుకు కన్నీళ్ళతో అతని పాదాలను కడగటానికి బదులు ఇంత హేయంగా ఆలోచిస్తావా .... అసలు అతడు నీకెందుకు గౌరవం ఇవ్వాలి. భార్యగా నువ్వతనికేమివ్వగలిగావు? అలసి వచ్చిన అతడ్ని ఎప్పుడైనా ఆప్యాయంగా పలకరించావా? నీచేరువను కోరుకున్న అతడికేనాడైనా సేదదీర్చి అనురాగాన్ని పంచగలిగావా ? ఏమిటి నీ బోడి అధికారం.

పాపం నువ్వంటే పిచ్చి ప్రేమ కాబట్టి ఎంత అల్లరి చేసినా ఎప్పటికైనా మారతావన్న నమ్మకంతో తనను తాను కట్టడిచేసుకుని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నాడు.

ఇక జయశ్రీ విషయమంటావా.... సమకాలీన సమాజంలో కిరీటి లాంటి వ్యక్తులకు సన్నిహితంగా మెలగటమే ఒక స్టేటస్ సింబల్ కాబట్టి జయశ్రీ లాంటి ఎందరో స్త్రీలు గేలం వేస్తూనే ఉంటారు. అసలు నీ స్థానంలో నువ్వేబలంగా నిలబడిననాడు ఏ ఒక్క ఆడదైనా కిరీటికి చేరువ కాగలదా? ముందు కిరీటి దానికి అంగీకరించేవాడా?

పిచ్చిదానా... బెట్టుచేసి తెగే వరకూ లాగటానికి ప్రయత్నించకు. ఆదిలో నీ సన్నిధికి రాకుండా ఆరడి చేసింది నువ్వే కాబట్టి ఇప్పుడు అహంకారాన్ని, ఆత్మాభిమానాన్ని చంపుకుని అతనికి చేరువ కావలసింది నువ్వే. తప్పంతా అతనిదే అన్నట్టుగా అతడు మారాలి, మారి నీ చేరువకి రావాలి అని ఎదురు చూడటం మూర్ఖత్వం.

నానీ గురించి మరో కన్య గురించి అనుక్షణం ఆలోచిస్తూ అనుమానపు సెగల్ని నువ్వే రగుల్చుకుంటూ చేజేతులా సంసారాన్ని నాశనం చేసుకోకు. ఒక్కక్షణం అహంకారాన్ని చంపుకుని వాస్తవాన్ని చూడడానికి ప్రయత్నించు.

నీ సంసారం చక్కబడాలంటే నువ్వు చేయాల్చింది ఒక్కటే.

ముందు అతడి కనుకూలంగా నువ్వు మారు... ఆనక అతడిని నీకనుకూలంగా మార్చుకో. ఆ తర్వాత దాంపత్యం జీవితం వందనవనమై ఆనందానికి ఆటపట్టు కాకపోతే నన్నడుగు.

నిజం శిల్పా! మీ ఆయన్ని నిజానికి నేను చూడకపోయినా నీ మాటలమూలంగా నాకు

అహంకారం కాదు.

ఇప్పటికైనా మించిపోయింది లేదు. నేను అన్నమాటలపై నమ్మకం కుదరకపోతే ఏదన్నా ఓచిన్న పరీక్ష పెట్టి చూడు. అతడు నిజంగా నిన్ను ప్రేమిస్తున్నదీ లేనిదీ నీకు స్పష్టమౌతుంది..... అంటే...."

మిగతా వాక్యాలను మళ్ళీ మళ్ళీ చదివింది.

చదువుతూ ఆలోచించింది...

ఆలోచిస్తూ చదివింది....

ఉత్తరాన్ని చేత బట్టుకుని నిశ్చలంగా ఎటో చూస్తూ కొంతసేపు కూర్చుంది.

వాచీ చూసుకుంది.

సాయంత్రం నాలుగైంది....

అంటే మరోగంటలో టెక్స్‌టైల్ మిల్ డైరెక్టర్స్ కాన్ఫెరెన్స్‌కు కిరీటి బాంబే వెళ్ళబోతున్నాడు.

ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగకూడని అతి ముఖ్యమైన ప్రయాణమని శిల్పకు తెలుసు...

ఆలోచిస్తూ కిటికీ దగ్గరకు నడిచింది కర్టెను తొలగించి బయటకు చూసింది.

రంగుటద్దాల తలుపుల్లోంచి సముద్రం మసగ్గా కనిపిస్తోంది.

తెల్లని ఇసుక తిన్నెలు రక్త వర్ణంలో సెగలు చిమ్ముతున్నట్టుగా భ్రాంతిని గొలుపుతున్నాయి.

ఏదో అడగబోయిన నానీ కళ్ళు తిరుగుతున్నట్టుగా తలను పట్టుకుని స్పృహ కోల్పోతున్న శిల్పను చూడగానే "ఆంటీ" అని గావుకేక వేశాడు.

కుప్పలా కూలిపోయిన ఆంటీని చూస్తూ బయటకు పరుగెత్తాడు.

మరికొన్ని నిమిషాలలో డాక్టరుతో సహా కిరీటి ఇంటికి వచ్చాడు.

డాక్టరు పరీక్షిస్తుంటే ఆందోళనగా ప్రక్కనే కూర్చున్నాడు.

"నథింగ్ టు వర్రీ మిష్టర్ కిరీటి! అనారోగ్యమేమీ లేదు... షి మైట్ బి మెంటల్లీ అఫ్సెట్.... ఓ అరగంటలో స్పృహ రావచ్చు... డాక్టరు మాటలతో కిరీటికి సంతృప్తి లభించలేదు.

"అది కాదు డాక్టర్... నా మిసెస్‌కు ఎప్పుడూ ఇలా కాలేదు.... అవసరమైతే చెప్పండి నర్సింగ్ హోమ్‌లో చేర్పిస్తాను..."

బాధగా తల పట్టుక్కూర్చున్న కిరీటిని పేట్ చేశాడు డాక్టర్.

ఎంతో మేధావి అనుకున్న కిరీటి ఇంత చిన్న విషయాన్కి బెంబేలు పడటం అతనికి చాలా విచిత్రం అనిపించింది.

"అవసరం లేదు మిష్టర్ కిరీటి... మీరు నిచ్చింతగా బాంబే వెళ్ళవచ్చు" ధైర్యం చెప్పాడు.

“లేదు డాక్టర్ ... కాన్ఫెరెన్స్ క్యాన్సిల్‌చేస్తూ టెలెక్స్ మెసేజ్ పంపేశాను.”

ఆ రాత్రి కిరీటి భోజనానికి కూడా అక్కడ నుండి కదలలేదు.

ఒకటి రెండు సార్లు శిల్ప మగతగా కళ్ళు తెరవటం తప్ప పెద్దగా ప్రోగ్రెస్ కనిపించక పోవటంతో అక్కడ డ్రెస్ కూడా మార్చుకోకుండా అలాగే కూర్చుండి పోయాడు.

తెల్లవారుజాముస మూడు గంటల ప్రాంతంలో శిల్పకు తెలివి వచ్చింది.

సమీపంలో కూర్చుని కుర్చీలోనే కునికి పాట్లుపడుతున్న కిరీటిని చూస్తే ఆమె గుండె తరుక్కుపోయింది కన్య ఫొటో చూస్తూ కాదా?

ఆలోచనలు ముసురుకుంటుంటే ఎక్కువసేపు అక్కడ నిలబడటానికి మనస్కరించక తన గదికి వచ్చేసింది.